WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 57 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం 3 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

## బెంగళూరు ఇస్రో కేంద్రానికి
## బాంబు బెదిరింపు కలకలం

- బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయానికి బాంబు బెదిరింపు
- చైర్మన్ కార్యాలయానికి ఈమెయిల్ ద్వారా అందిన సందేశం
- రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, ప్రాంగణంలో క్షుణ్ణ తనిఖీలు
- తనిఖీల్లో ఏమీ లభ్యం కాలేదని, ఉత్తుత్తిదేనని ప్రకటన

2

## భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం



- ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే ఉమ్మడి లక్ష్యం: జపాన్ ప్రధాని
- భారత్- జపాన్ వార్షిక సదస్సులో కీలక ఒప్పందాలు
- స్వేచ్ఛాయుత, శాంతియుత ఇండో- పసిఫిక్‌కు ఉమ్మడి కట్టుబాటు
- ఖనిజాలు, బ్యాటరీలు, ఔషధాలు, బయోగ్యాస్ రంగాల్లో సహకారం

2

### తెలంగాణ అప్పులపై నేను చెప్పింది తప్పయితే
## రాజీనామా చేసేందుకు సిద్ధం

- మా ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదు?
- హరీశ్‌రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు
- రాష్ట్ర అప్పులకే నెలకు రూ.6 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం
- కేసీఆర్‌తో చెప్పించాలన్న మంత్రి జూపల్లి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర అప్పులపై బుధవారం తాను చెప్పిన అంకెలు తప్పయితే రాజీనామా చేసేందుకు సిద్ధమని ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. తన వద్ద అప్పులకు సంబంధించి అన్ని రికార్డులూ ఉన్నాయని, బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని మరోసారి సవాల్ విసిరారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ - మిగతా3లో

### విద్యార్థులతో పాటు టీచర్లకూ
# బ్రేక్‌ఫాస్ట్, లంచ్



- ఇక సర్కార్ బడి టీచర్లకు డబుల్ బెనిఫిట్స్
- రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో మరో వినూత్న నిర్ణయం తీసుకుంది.
- ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మాత్రమే అందుతున్న ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇకపై ఉపాధ్యాయులు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బందికీ విస్తరించనుంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ-కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది..

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో మరో వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే అందుతున్న ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ఇకపై ఉపాధ్యాయులు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బందికీ విస్తరించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన తొలి ఈ-కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు - మిగతా3లో



### పరస్పర విశ్వాసమే
## అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి

- భారత్- జపాన్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీ
- భారత్- జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త పుంతలు
- ఏఐ, రక్షణ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఒప్పందాలు
- సాంకేతికతను మూలస్తంభంగా అభివర్ణించిన ప్రధాని మోదీ

2

## అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసు

- మోదీకి కాంగ్రెస్ లేఖ- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్
- కలకలం రేపుతోన్న అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం కేసు
- భారత ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసిన కేసీ వేణుగోపాల్
- చోరీ హిందూ విశ్వాసానికి, మతానికి చేసిన ఘోరమైన ద్రోహంగా అభివర్ణన

2



# పేదల పేరిట పట్టాలు

- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం గుడ్ న్యూస్..
- కొత్తగా ఎదురుచూస్తున్నవారికి పండుగే..
- నగరవాసులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ప్రభుత్వం క్లారిటీ
- త్వరలనే స్థలాల సేకరణ పూర్తి కానుండగా.. అనంతరం టెండర్లు పిలిచి నిర్మాణం పూర్తి చేయనుంది
- అనంతరం పేదలకు పట్టాలు ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి స్పష్టం

హైదరాబాద్

హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు తెలంగాణ సర్కార్ శుభవార్త అందించింది. ఇన్నర్‌రింగ్ రోడ్డు ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించనున్నట్లు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టతిచ్చారు. గురు వారం నగరంలో ఉన్నతాధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహిం చిన ఆయన.. అనంతరం మీడియాతో మా ట్లాడారు. ఈ సందర్భంగా నగరంలో ఇందిరమ్మ ఇళ్ల - మిగతా3లో





## రెండు, మూడు నెలల్లో
## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

- అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు స్థిరంగా కొనసాగడమే ఇందుకు కీలకం
- పాత నిల్వలు అధిక ధరకు కొన్నందున కంపెనీలకు భారీ నష్టాలు
- ఇప్పటికే పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 తగ్గించిన నయారా ఎనర్జీ
- ఇప్పటికే తగ్గిన కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు

### యూరియా యాప్‌తో
# రైతుల కష్టాలు

- బుకింగ్ అయ్యేలోపు అయిపోతున్నాయంటూ ఆవేదన
- పక్కదారి పడుతున్న యూరియా
- ప్రభుత్వం యాప్ తెచ్చినా ఆగని సోసైటీ, డీలర్ల మాయజాలం
- ప్రైవేటు డీలర్ల వద్ద యూరియా బస్తాలు ఉన్నా యాప్‌లో చూపని వైనం
- యూరియా బస్తాలను యాప్‌లో చూపించని ప్రైవేట్ డీలర్లు




హైదరాబాద్

ఓవైపు యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు అన్నదాతలకు అందాల్సిన ఎరువులు పక్కదారి పడుతున్నాయి. యూరియా పంపిణీకి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నా డీలర్లు, సొసైటీల మాయాజాలం ఆగడం లేదు. తమకు రావాల్సిన ఎరువుల బస్తాలు మాయ మవుతున్నాయని కర్షకులు వాపోతున్నారు. ప్రభుత్వం పారద ర్శకంగా యూరియా పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ తీసుకొచ్చింది. - మిగతా3లో



### తుది దశకు
## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు

- 99 శాతం చర్చలు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి
- టారిఫ్ ప్రయోజనాలపై చట్టపరమైన అంశమే చివరి అడ్డంకి అని వెల్లడి
- చైనా, ఆగ్నేయాసియా దేశాల కన్నా భారత్‌కు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం

2

### నీట్, జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో
# భారీ మార్పులు?!

- విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని గణనీయంగా తగ్గించే లక్ష్యం
- ఇకపై అడ్మిషన్ల మెరిట్ జాబితాలో క్లాస్ 12 బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీ కల్పించాలని కేంద్ర విద్యాశాఖ యోచన

2

# డాక్టర్స్ డే సందర్భంగా మహిళా డాక్టర్ లకి ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

డాక్టర్స్ డే సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ మహిళా డాక్టర్స్ ని గౌరవించడం, వారి విశిష్ట సేవలకు గాను సన్మానం చేయడం ఒక పౌరుడు గా ఒక సామాజిక భాధ్యతగా భావించే ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డి ఎస్ ఆర్ కె ప్రసాద్, వారి సతీమణి ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ దోనేపూడి రమాదేవి తో కలిసి ప్రముఖ డాక్టర్ భార్గవి చౌదరి ఆరెకపూడి ని గౌరవించుకోవడం, సన్మానించుకోవడం చాలా ఆనందంగా ఉంది,అలాగే మరొక ప్రముఖ డాక్టర్ మొవ్వ రమ్య శ్రీ ని కలిసి గౌరవించుకోవడం, సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఇరువురి డాక్టర్స్ ని శ్రీమతి దోనేపూడి రమాదేవి సాంప్రదాయ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శాలువాలతో



సత్కరించుకోవడం జరిగింది, ఈ సందర్భంగా శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రముఖ డాక్టర్స్ ని సన్మానించుకోవడం మా పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నాను అని, కనిపించని దేవుడిని ఎలా పూజిస్తామో, కనిపించే దేవుడు రూపమే ఈ డాక్టర్స్ అని కొనియాడారు, వీరు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి



ఎంతో మంది ప్రాణాలను కాపాడారని అన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారిని గౌరవించుకోవడం, వారికి వృత్తిపట్ల మరింత సంతోషాన్ని కలిగిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్, దోనేపూడి రమాదేవి, ఏం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీకాంత్, కమలాకర్ రెడ్డి, చిన్న, పెదబాబు, రవి, తులసి, రాజేష్ తదితరులు పాల్గొని డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసిన సీనియర్ నాయకులు కొస్నం వేణుగోపాల్ రెడ్డి.



వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి

తెలుగు జ్యోతి న్యూస్

మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. ప్రాథమిక పాఠశాల.ఉర్దూ మీడియం పాఠశాలలకు చెందిన మొత్తం 200 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్. సీనియర్ నాయకులు కొస్నం వేణుగోపాల్ రెడ్డి.గురువారం పంపిణీ చేశారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సహకారంతో అందించిన నోట్‌బుక్స్.విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.అదే విధంగా ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో తరిగోపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌ను కొస్నం వేణుగోపాల్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుల సేవలను కూడా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు.వార్డు సభ్యులు.గ్రామ పెద్దలు. మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## డీఎస్పీ అంజయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మహమ్మద్ సలావుద్దీన్.

వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి

తెలుగు జ్యోతి న్యూస్,,



వికారాబాద్ డీఎస్పీ అంజయ్యను గురువారం డీఎస్పీ కార్యాలయంలో నాగసముందర్ గ్రామానికీ చెందినా మహమ్మద్ సలావుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి. పూలదండతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇరువురు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏస్ కే రషీద్.యండి షరీఫ్ పలువురు సామాజిక కార్యకర్తలు.తర ప్రముఖులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కమిటీ కార్యదర్శిగా బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి

**అగ్ర నేతలకు కృతజ్ఞతలు**

**ప్రజా సేవకు అంకితమవుతానని వెల్లడి**

తెలుగుజ్యోతి సైబరాబాద్, జూలై 2:



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో గురువారం అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు నిరంతరం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఆయనకు పార్టీ పట్ల ఉన్న అంకితభావం, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తించిన అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించిందని పేర్కొన్నారు.

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్‌లకు విజయభాస్కర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ సిద్ధాంతాల ప్రచారం కోసం నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఓటరు నమోదుతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం





**: కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి జులై 2

కొత్తూరు మండలంలోని సిద్దాపూర్, కోడిచెర్ల, కోడిచెర్ల తాండ, వైఎం తాండ గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.సర్పంచులు బాసు నాయక్, కొర్ర శాంతి విష్ణు నాయక్‌లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించి, మార్పులు, చేర్పులు, తొలగింపులను వేగంగా పూర్తి చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు.ఈ సందర్భంగా ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, 18 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొడిచెర్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎస్కే కాజా, రాము నాయక్, సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చైతన్యపురి డివిజన్ పరిధిలో SIR కొనసాగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు శివ ప్రకాష్ పాల్గొన్నారు.



హైదరాబాద్ తెలుగు జ్యోతి న్యూస్

ఈ సందర్భంగా చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, ఫణిగిరి కాలనీ అధ్యక్షుడు అజయ్, బూత్ లెవెల్ ఆఫీసర్ కృష్ణవేణి, బూత్ లెవెల్ ఏజెంట్లతో కలిసి ఫణిగిరి కాలనీ పరిధిలోని బూత్ నంబర్లు 41, 42, 43లో ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ SIR వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో ఉన్న వివరాలను ప్రతి ఓటరు ఒకసారి పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు, చేర్పులు సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వల్లీ, ఆసిఫ్, టోనీ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 63వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సేల్







తెలుగు జ్యోతి హైదరాబాద్, 2 జూలై, 2025:

షాపింగ్ ప్రియులకు ఎన్నో ఏళ్లుగా నమ్మకమైన పేరుగా నిలిచిన నర్సింగ్, తన 63వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సేల్‌కు ప్రాంతం నలుమూలల నుండి వినియోగదారుల నుండి అద్భుతమైన స్పందన లభించింది. నర్సింగ్ వార్షికోత్సవ సేల్ ఎప్పుడూ రికార్డు స్థాయిలో జనాన్ని ఆకర్షిస్తూ, ప్రత్యేక డిస్కౌంట్లు, పండుగ ఆఫర్లతో షాపర్లను అలరిస్తుంది. ఈ విజయం గురించి మాట్లాడుతూ, నర్సింగ్ గ్రూప్ ఎండీ శ్రీ సంజయ్ సింఘానియా ఇలా అన్నారు, "ఏటా మా కస్టమర్లు మాపై చూపిస్తున్న ప్రేమ, నమ్మకానికి మేము ఎంతో కృతజ్ఞులం. మాకు హృదయపూర్వకంగా మద్దతు ఇస్తున్న సమాజానికి తిరిగి ఇచ్చే మార్గమే ఈ వార్షికోత్సవ సేల్." నర్సింగ్ కూకట్‌పల్లి షోరూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి నటి వర్షిణి సౌందరరాజన్, ప్రముఖులు, ఫ్యాషన్ ప్రియులు, ఇన్‌ఫ్లుయెన్సర్లు హాజరై గ్లామర్‌ను అద్దారు. ఈ ప్రదర్శనలో చీరలు, ఫ్యాబ్రిక్స్, లెహెంగాలు, హాఫ్ శారీస్, పండుగ వేర్‌ల సొగసైన కలెక్షన్‌ను ప్రదర్శించారు.

## MHHS కు గాజులపేట నాగయ్య గారు రూ. 20000 వితరణ



తెలుగు జ్యోతి ఉమ్మడి పాలమూరు వనపర్తి ప్రతినిధి జూలై

మానాజీపేట గ్రామ వాస్తవ్యులు శ్రీ. గాజులపేట నాగయ్య గారి మనుమరాలు కుమారి దివ్యాన్ని వీఎనూ ఆధ్వర్యంలో నిర్వహించిన ౦బఎఎవతీ ఝఎజూ లో పాల్గొని ముగింపు కార్యక్రమం లో మంచి నృత్య ప్రదర్శన చేయడం జరిగింది.పాప ప్రదర్శన పట్ల, ౦బఎఎవతీఝఎజూ నందు నేర్పించిన వివిధ విషయాలపై చాలా సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.ఈ ముగింపు కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వందేమాతరం చైర్మన్ శ్రీ. రవీందర్ గారు ౦బఎఎవతీఝఎజూ ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు మెరుగుపరుచుకోవడానికి, మన ఊరి బడులను మనం కాపాడుకుందాం అని తెలుపుతూ "ఇంటికి వంద -బడికి చందా "కార్యక్రమం గురించి ప్రకటించడం జరిగింది.ప్రకటించిన తక్షణమే గాజులపేట నాగయ్య గారు వీఎనూ కి ?20000 ఇస్తానని తెలుపడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు గాజులపేట నాగయ్య గారు ప్రాథమిక పాఠశాలకు వచ్చి 20000 ఇవ్వడం జరిగింది. నాగయ్య గారిని ఆదర్శంగా తీసుకొని మిగతా వారు కూడా పాఠశాలలకు సహకరించగలరని కోరుచున్నాము.ఈ సందర్బంగా గాజులపేట నాగయ్య గారికి మరియు వారి కుమారుడు గాజులపేట జయరాం గారికి వీఎనూ మరియు పాఠశాలల ఉపాధ్యాయ బృందం తరుపున కృతజ్ఞతలు .

## అంతీరెడ్డిగూడలో ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ



**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం : దేపల్లె కుమారస్వామి గౌడ్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి జులై 2

నందిగామ మండల పరిధిలోని అంతీరెడ్డిగూడ గ్రామంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా గ్రామంలోని 10వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తూ ప్రజలకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్ పాల్గొని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా, ఇతర వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీశైలం గౌడ్, అంజి యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మెడికల్ కాలేజ్ భారీ స్థాయిలో సీఎంఈని నిర్వహిస్తున్నాయి.

తెలుగు జ్యోతి హైద్రాబాద్ జూలై 2:

దయాలసిస్ నైపుణ్యాన్నిపెంపొందించడంతెలంగాణలో డీసీడీసీ కిడ్నీ కేర్ హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజ్ భారీ స్థాయిలో సీఎంఈని నిర్వహిస్తున్నాయి. గాంధీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ సహకారంతో డిసిడిసి కిడ్నీ కేర్,హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని గాంధీ హాస్పిటల్, మంచికంటి లక్ష్మయ్య ఆడిటోరియంలో ఒక సమగ్రమైన మరియు అత్యంత ప్రభావవంతమైన నిరంతర వైద్య విద్యా (సి ఎం ఈ) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రోజంతా జరిగిన ఈ విద్యా కార్యక్రమంలో తెలంగాణ నలుమూలల నుండి 200 మందికి పైగా దయాలసిస్ టెక్నీషియన్లు మరియు నర్సింగ్ నిపుణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఇది, వైద్య నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు ఈ ప్రాంతంలో దయాలసిస్ సంరక్షణ ప్రమాణాలను ఉన్నతీకరించడానికి వారి బలమైన సామూహిక నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.నెఫ్రాలజీ మరియు దయాలసిస్ నిర్వహణలో ఫ్రంట్‌లైన్ ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు తాజా జ్ఞానం, ఆచరణాత్మక అంతర్దృష్టులు మరియు సాక్ష్యాధారిత పద్ధతులను అందించడానికి, ( సి ఎం ఈ) కార్యక్రమం ఒక కేంద్రీకృత సామర్థ్య నిర్మాణ వేదికగా రూపొందించబడింది. రోగి ఫలితాలలో దయాలసిస్ టెక్నీషియన్లు మరియు నర్సులు కీలక పాత్ర పోషిస్తున్నందున, ఈ కార్యక్రమం వారి వైద్య నైపుణ్యాన్ని, విధానపరమైన కచ్చితత్వాన్ని మరియు భద్రతా నియమాలను పాటించడాన్ని బలోపేతం చేయడంపై నొక్కి చెప్పింది.డాక్టర్ మంజుషా యాడ్లా (ప్రొఫెసర్ ఎ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, నెఫ్రాలజీ), డాక్టర్ శ్రీనివాస్, మరియు డాక్టర్ శ్రీకాంత్‌లతో కూడిన 14 మంది నెఫ్రాలజీ నిపుణులు మరియు సీనియర్ క్లినిషియన్లతో కూడిన ఒక విశిష్ట ప్యానెల్ ఈ అకడమిక్ సెషన్‌లకు నాయకత్వం వహించింది. వీరు తమ విస్తృతమైన అనుభవాన్ని మరియు రంగ నైపుణ్యాన్ని చర్చలకు తీసుకువచ్చారు. మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రి, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ హరిప్రసాద్, క్లినికల్ విభాగం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ దీపక్ అగర్వాల్, డాక్టర్ యాసిర్ అనీస్ మరియు డి సి డి సి కిడ్నీ కేర్ నుండి షేక్ సాది ప్రత్యేకంగా హాజరుకావడంతో ఈ కార్యక్రమం మరింత సుసంపన్నమైంది. వైద్య నైపుణ్యాన్ని పెంపొందించడంలో మరియు సంరక్షణ పద్ధతులను ప్రామాణీకరించడంలో సంస్థాగత నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వారి భాగస్వామ్యం నొక్కి చెప్పింది.ఈ సి ఎం ఈ, అధునాతన దయాలసిస్ పద్ధతులు, ఇన్ఫెక్షన్ నివారణ మరియు నియంత్రణ



ప్రోటోకాల్‌లు, రోగి భద్రతా ఫ్రేమ్‌వర్క్‌లు మరియు నాణ్యత మెరుగుదల వ్యూహాలతో సహా, దయాలసిస్ సంరక్షణకు కేంద్రమైన అనేక కీలక అంశాలను కవర్ చేసింది. సైద్ధాంతిక జ్ఞానానికి మరియు వాస్తవ ప్రపంచ క్లినికల్ అనువర్తనానికి మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేలా ఈ సెషన్‌లు రూపొందించబడ్డాయి, తద్వారా దయాలసిస్ విధానాలు మరియు రోగి నిర్వహణకు సంబంధించిన సంక్లిష్టతలను పాల్గొనేవారు మరింత బాగా అర్థం చేసుకోగలిగారు. సమస్యలను తగ్గించడం, చికిత్స సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు అన్ని దయాలసిస్ కేంద్రాలలో ప్రామాణిక క్లినికల్ ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉండేలా చూడటంపై ప్రాధాన్యత ఇవ్వబడింది.జ్ఞాన వ్యాప్తికి అదనంగా, ఈ కార్యక్రమం తోటివారి నుండి నేర్చుకోవడానికి ఒక సహకార వేదికగా కూడా పనిచేసింది. ఇది పాల్గొనేవారికి అనుభవాలను పంచుకోవడానికి, సవాళ్లను చర్చించడానికి మరియు దయాలసిస్ సంరక్షణలో ఉత్తమ పద్ధతులపై ఏకాభిప్రాయానికి రావడానికి వీలు కల్పించింది. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో నిరంతర అభ్యాసం మరియు వృత్తిపరమైన అభివృద్ధి సంస్కృతిని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి.ఈ కార్యక్రమంలోని ముఖ్యాంశాలలో ఒకటి 'రివార్డ్స్ అండ్ రికగ్నిషన్' విభాగం. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని, వారి అంకితభావం, వైద్య నైపుణ్యం, మరియు నాణ్యమైన దయాలసిస్ సంరక్షణను అందించడంలో చేసిన కృషికి గాను సత్కరించారు. ఈ విభాగం వ్యక్తిగత విజయాలను ప్రశంసించడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణ నిపుణులలో ప్రేరణ, జవాబుదారీతనం మరియు శ్రేష్ఠత అనే సంస్కృతిని కూడా పెంపొందించింది.నిరంతర విద్య, నైపుణ్యాల పెంపు, మరియు సహకార భాగస్వామ్యాల ద్వారా దయాలసిస్ సంరక్షణను పునర్నిర్వచించడంలో డీ సి డి సి కిడ్నీ కేర్ అచంచలమైన నిబద్ధతను ఈ చొరవ నొక్కి చెబుతుంది. క్రమబద్ధమైన శిక్షణా కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడం మరియు క్షేత్రస్థాయి ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు సాధికారత కల్పించడం ద్వారా, ణజణజ తన విస్తరిస్తున్న నెట్‌వర్క్ అంతటా రోగి భద్రతను బలోపేతం చేయడం, వైద్య ఫలితాలను మెరుగుపరచడం, మరియు అందుబాటులో ఉండే, అధిక-నాణ్యత గల, మరియు కరుణామయమైన మూత్రపిండాల సంరక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. డి సి డి సి కిడ్నీ కేర్ భారతదేశవ్యాప్తంగా దయాలసిస్ కేంద్రాలను నిర్వహిస్తున్న ఒక ప్రముఖ సంస్థ. ఇది ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు చికిత్స అందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం ( పి పి పి) పద్ధతులలో పనిచేస్తుంది. పిపిపి క్లినిక్‌లు, స్వతంత్ర కేంద్రాలు మరియు ప్రైవేట్ ఆసుపత్రులలోని యూనిట్లతో సహా దేశవ్యాప్తంగా 250కి పైగా కేంద్రాలతో, డి సి డి సి ప్రతి సంవత్సరం తన పరిధిని విస్తరిస్తూనే ఉంది. నాణ్యమైన దయాలసిస్ అందించడంలో అగ్రగామి అయిన డి సి డి సి, నాబ్ గుర్తింపు పొందిన భారతదేశంలోని మొట్టమొదటి సంస్థ. డి సి డి సి కిడ్నీ సంరక్షణసురక్షితమైన, అందుబాటులో ఉండే మరియు రోగి-కేంద్రీకృత సంరక్షణ పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, స్వతంత్ర మరియు పిపిపి దయాలసిస్ కేంద్రాలు రెండింటికీ గుర్తింపు ఇవ్వడం.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేద ప్రజలకు పంపిణీ చెయ్యాలి.



సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దులపల్లి సుదర్శన్.

వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి

తెలుగు జ్యోతి న్యూస్,,,

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ ధారూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లు గత ఐదు సంవత్సరాల క్రితం నిర్మించారు.ఇంతవరకు పేద ప్రజలకు పంచినటువంటి పరిస్థితి లేదు.గత ప్రభుత్వం చేయలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పంపిణీ చేయడం లేదు.స్పీకర్ వచ్చి శంకుస్థాపన చేసి పంపిణీ చేస్తామని పెయింటింగ్ వేయించి గాలికి వదిలేశారు.ఇంకా కొంతవరకు మరమ్మత్తులు చేయాల్సి ఉంది డోర్లు.కిటికీలు. వాటర్.ఏర్పరిచి వెంటనే పూర్తిచేసి అర్హులైన పేద ప్రజలందరికీ ఇండ్లు పంపిణీ చేయాలిని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలకు పంపిణీ చేస్తామని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బుడగ జంగం నర్సింలు. అశోక్.లక్ష్మయ్య.తదితరుల పాల్గొన్నారు

## నాలాలుగా మారిన కాలనీ రోడ్లు..

## ప్రజలు తీవ్ర ఇబ్బందులు

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూలై 2:



శేరిలింగంపల్లి డివిజన్‌లోని రాజీవ్ గృహకల్ప 5వ బ్లాక్ సమీపంలో మూడు దారులు కలిసే ప్రధాన రహదారి మురుగు నీటితో నిండిపోయి నాలాను తలపిస్తోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డుపై మురుగు నీరు నిల్వ ఉండటంతో పాటు చెత్త కూడా పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఈ పరిస్థితి కారణంగా పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిసినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పరిసరాల పరిశుభ్రత పూర్తిగా దెబ్బతినడంతో దోమలు, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు చెబుతున్నారు.కాలని ప్రజల కు కూడా ఓటు హక్కు ఉందని, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మురుగు నీటి నిల్వను తొలగించి, చెత్తను శుభ్రం చేసి, కాలనీ రోడ్లను సాధారణ స్థితికి తీసుకురావాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# చేగూర్ సహకార సంఘంలో ఎఫ్‌పీఓ అగ్రిమార్ట్ ప్రారంభించిన తెలంగాణ సహకార శాఖ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ, సింగిల్ విండో చైర్మన్ మున్నూరు పద్మారావు,





పాల్గొన్న చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్, బుగ్గనగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య,

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూలై 2

నందిగామ మండల పరిధిలోని చేగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎఫ్‌పీఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) అగ్రిమార్ట్ ను ఘనంగా ప్రారంభించారు. సంఘం అధ్యక్షుడు మున్నూరి పద్మారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సహకార శాఖ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ, నోడల్ ఆఫీసర్ సురేఖ, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు సరస్వతి, రవికుమార్, ఎఫ్‌పీఓ మానిటరింగ్ ఆఫీసర్, సంఘం సీఈవో ఎం. వెంకటయ్య పాల్గొన్నారు.అగ్రిమార్ట్ షాప్‌ను తెలంగాణ సహకార శాఖ ఎండీ అన్నపూర్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, ఇతర వ్యవసాయ సామగ్రిని నాణ్యమైన ప్రమాణాలతో అందుబాటు ధరల్లో సహకార సంఘాల ద్వారా అందించాలని సూచించారు. రైతులు సహకార సంఘాల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని, అగ్రిమార్ట్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు.సంఘం అధ్యక్షుడు మున్నూరి పద్మారావు మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల వ్యవసాయ సామగ్రిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులు పెద్ద సంఖ్యలో ఎఫ్‌పీఓలో సభ్యత్వం పొందాలని, సభ్యులైతే ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ప్రత్యేక ప్రోత్సాహకాలు పొందే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. రైతులు సంఘటితంగా ముందుకు వస్తే వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధికారులు రైతులకు ఎఫ్‌పీఓ ద్వారా లభించే ప్రయోజనాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలపై అవగాహన కల్పించారు. రైతులు నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్లో మెరుగైన ధరలకు విక్రయించేందుకు ఎఫ్‌పీఓలు కీలక వేదికగా నిలుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, వెంకమ్మగూడెం గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్, బుగ్గనగూడెం గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరూర్ సతీష్, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా రైతులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అగ్రిమార్ట్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. రైతులకు అన్ని రకాల వ్యవసాయ అవసరాలను ఒకేచోట అందించే దిశగా ఈ అగ్రిమార్ట్ కీలక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చేగూర్ సింగిల్ విండో డైరెక్టర్స్ పబ్బే బాలమ్మ, ఎస్ మల్ రెడ్డి, జాలగూడెం అనిత సాములయ్య, బండి మల్లేష్, కోడి చేర్ల నర్సింలు, చిర్ర నరసింహ, రామవాత్ పాండు, పాలకొండ చంద్రశేఖర్ గౌడ్, ముత్యాల నరసింహ గౌడ్, పాకనాటి యాదగిరి రెడ్డి, బండోనిగూడ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, గూడూరు మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, చేగురు వార్డు సభ్యులు ఎస్ విగ్నేశ్వర శ్రీనివాస్ గౌడ్, గునుగుర్తి రాజశేఖర్, పబ్బే పూజిత ప్రవీణ్, ఎండి కాలేద్, మరియు రాజిరెడ్డి, ఎర్రోళ్ల జంగయ్య, యూసఫ్, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.













# వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు







ఆంధ్రప్రదేశ్ మార్క్ఫెడ్ డైరెక్టర్ "అనెపు రామకృష్ణ నాయుడు"

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం పెద్ద పేట గ్రామంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (వీ బీ జీ రామ్ జీ) ఉపాధి హామీ చట్టం జీవనోపాధిని మెరుగుపరుచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ మార్క్ఫెడ్ డైరెక్టర్ అనెపు రామకృష్ణ నాయుడు అన్నారు. గురువారం కొబ్బరికాయ కొట్టి ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+ూ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త చట్టమే వికసిత్ భారత్ -- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ), సంక్షిప్తంగా ఎదీ-+ =ూవీ + (వికసిత్ భారత్ జీ రామ్ జీ). జూలై 1, 2026 నుంచి ఇది దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది అని అన్నారు.పాత ఉపాధి హామీ పథకంలో ఉన్న 100 రోజుల పని కాలాన్ని ఈ కొత్త చట్టం కింద 125 రోజులకు పెంచారు. అర్హత కలిగిన ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదిలో 125 రోజుల పాటు హామీతో కూడిన వేతన ఉపాధి లభిస్తుంది. 2047 నాటికి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) సాధించాలనే లక్ష్యంలో భాగంగా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, మహిళా సాధికారత, జీవనోపాధి భద్రతను బలోపేతం చేయడానికి ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవికుమార్, ఎండిఓ తిరుపతిరావు, ఈసీ నారాయణమూర్తి , మండల ఎనర్జీ ఎస్ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, వేతన దారులు ,కూటమి నాయకులు హాజరయ్యారు.

# వికసిత్ భారత్ -జీ రామ్ జీ" పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక "ఎమ్మెల్యే "

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

ఆమదాలవలస మండలంలో సైలాడ గ్రామంలో విబిజీ-రాంజీ కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నూతన పథకం ద్వారా గ్రామీణ కుటుంబానికి ఇచ్చే వార్షిక పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం జరిగినది అని,అలాగే రెండు దశాబ్దాలుగా గ్రామీణుల జీవితాల్లో భాగముగా మారిన ఈ పథకం నేటి నుండి రూపుమారబోతుంది అని,నేటి నుండి గ్రామీణ ప్రాంతాలలో ప్రతి అభివృధ్ధి పని ఈ నూతన పథకానికి అనుసంధానించడం జరిగింది అని తెలిపారు.ఈ నూతన పథకం ద్వారా ఉపాధి శ్రామికులకు మేలు చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వశీ యొక్క సూచనలు సలహాలతో వివిధ మార్పులు చేర్పులు చేయడం జరిగినది అని,ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 125 రోజులు పనిదినాలు కల్పించనున్నారు అని,పని చేసిన శ్రామికులకు 15 రోజుల్లో వేతనాలు వారి వారి ఖాతాల్లో జమ చేయనున్నారు అని.ఒక వేళ ఏదైనా సాంకేతిక పరమైన సమస్యలు ఎదురైతే పరిహారం చెల్లింపు కూడా చేస్తారు అని చెప్పారు.గతంలో ఉపాధి పనుల్లో కొన్ని చోట్ల అక్రమాలు చోటుచేసుకున్నాయి,ఈ నూతన పథకం ద్వారా సాంకేతిక సహాయంతో అలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా దీనిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తదితరులు వివిధ సంస్కరణలు చేయడం జరిగినది అని అందుకు ఉపాధి శ్రామికుల తరుపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ పథకం ద్వారా చెరువుల్లో పూడికతీత,పంట కాలువలు,భూమి అభివృద్ధి పనులు,ఫారం పాండ్స్ ఇతర గ్రౌండ్ వాటర్ రీచార్జ్ పనులుంచేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో , డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ , జిల్లా కార్యాలయం కార్యదర్శి ఉదయ్ కుమార్ కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## చింతలపాటి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కెప్టెన్ చంద్రశేఖర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

తెలుగుజ్యోతి, హైదరాబాద్ జులై 2:

ప్రింటింగ్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, తెలంగాణలో నంబర్ వన్ ఐడీ కార్డ్స్ తయారీ సంస్థగా గుర్తింపు పొందిన చింతలపాటి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కెప్టెన్ చంద్రశేఖర్ జన్మదినాన్ని సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, కెప్టెన్ చంద్రశేఖర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధికి ఆయన అందిస్తున్న నాయకత్వం, ఉద్యోగుల సంక్షేమంపై చూపుతున్న శ్రద్ధ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రింటింగ్ రంగంలో సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన విధానాన్ని ఉద్యోగులు కొనియాడారు.ఈ సందర్భంగా అశోక నారాయణ శ్రీనివాస్ శివరాం మజీద్ అశోక్ కుమార్ విష్ణు కుమార్ స్వామి జి.శ్రీకాంత్ నర్సింగ్ శ్రీకాంత్ షానూర్ అశ్విన్ అభిషేక్ లైక్ ప్రసాద్ విజయ్ అక్బర్ రమణ కుమార్ లలిత మహేశ్వరి హేమ వీణ ఉమా అనురాధ లక్ష్మి శివ మరియు సిబ్బంది , కెప్టెన్ చంద్రశేఖర్ మరెన్నో విజయాలు సాధిస్తూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణలో ఐడీ కార్డ్స్ తయారీ రంగంలో విశ్వసనీయత, నాణ్యత, సమయపాలనకు ప్రతీకగా నిలిచిన చింతలపాటి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు.





## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత షూస్, నోట్‌బుక్స్ ల పంపిణీ..

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 2:

మియాపూర్ పరిధిలోని స్టాలిన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా షూస్, నోట్‌బుక్స్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ సేవే ధ్యేయంగా అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ, దోమల నివారణ, ఉచిత వైద్య శిబిరాలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, శ్రీరాములు, శ్రీహరి, శేర్లింగంపల్లి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, శోభారాణి, ఎం పీ పీ స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్లయ్య, టి. నాగేశ్వర్, తిరుపతమ్మ, సుష్మిత, ఎ ఎ పి సి చైర్మన్ భాగ్యమ్మ, మోహన్, సాయిగాడ్, శ్రీను, రామ్ రెడ్డి, టి. ప్రదీప్, శ్రీశైలం, శేఖర్, హనుమంతు, తరుణ్, నవీన్, పీ. శ్రీను, రాజు, లావణ్య, అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యులు , అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థుల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి పునాది" అనే సంకల్పంతో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనుందని నిర్వాహకులు తెలిపారు.




## సనత్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ జోరు.. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాంగ్రెస్‌లో చేరిక



హైదరాబాద్ తెలుగు జ్యోతి జులై 02 ప్రతినిధి

సనత్ నగర్ నియోజకవర్గంలోని అమీర్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు బుట్టి రాజశేఖర్ తన మద్దతుదారులు రమ్య గౌడ్, చక్రధర్ యాదవ్‌తో కలిసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ కోట నీలిమ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బుట్టి రాజశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా డాక్టర్ కోట నీలిమ నాయకత్వం, ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న కృషిపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దీపక్ జాన్ మాట్లాడుతూ.. బుట్టి రాజశేఖర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక స్వాగతం పలికారు. డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషకరమని అన్నారు. బుట్టి రాజశేఖర్‌తో పాటు ఆయన మద్దతుదారులు కాంగ్రెస్ కుటుంబంలో చేరడం వల్ల సనత్ నగర్ నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం సమిష్టిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరడం పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావు, ఎస్ఆర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు రవికిరణ్ దేవులపల్లి ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్బూరి శివ పూర్ణ పరమేశ్వరరావు జన్మదిన వేడుకలు..



ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ..

తెలుగుజ్యోతి, మియాపూర్ జులై 2:

మియాపూర్ డివిజన్ కి అబ్బూరి శివపూర్ణ పరమేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి కలిసి పుట్టిన రోజును ఘనంగా నిర్వహించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.అభిమానులు మధ్య భారీగా టపాసులు కాల్చి, స్వీట్స్, హాట్స్ పంపిణి చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు సుబ్బారావు, బాషా, హరి ప్రసాద్,ప్రసాద్, శేఖర్ నాయుడు, కర్ర మూర్తి, సురేంద్ర, రవి,రాంబాబు, వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, శ్రీకాంత్, శ్రీను చౌదరి, పెద్దబాబు, కమలాకర్ రెడ్డి, తులసి, నాని, పవన్ రెడ్డి, బాలు, రాజేష్ , వరుణ్, వీరేంద్ర, గురువులు, నరసింహ, రాము, రాజశేఖర్, నరేష్, డాక్టర్ సుబ్బు, పవన్, రాజు పుట్టినరోజు సందర్భంగా మన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, వారి సతీమణి దోనేపూడి రమాదేవి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం, సద్భావనకు చిహ్నం. సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నాకుటుంబం మరియు మా సోదరుడు అబ్బూరి శివ పూర్ణ పరమేశ్వర రావు కుటుంబం ఎంతో సంతోషంగా, అభిమానం గా, కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ ఆనందంగా వుంటున్నాము. అలాంటి మా సోదరుడు కల కాలం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు. మాది రక్త సంబంధం కాకపోయినా మా సంబంధం అంతకంటే ఎక్కువే అని ఆయన తెలిపారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# బొల్లారంలో 24 గంటల హాస్పిటల్ ప్రారంభించాలి.

ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసిన ప్రభుత్వం.
నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయాలి.
మంచినీళ్లు వాష్ రూమ్, కూర్చోవడానికి
బెంచీలు, రేకుల షెడ్డు లేని పరిస్థితి.
సమస్యలకు నిలయాలుగా బస్తీ దవఖాన, ప్రైమరీ హెల్త్ సెంటర్.
ఆయమ్మ, స్కావెంజర్లు, కట్టు పోస్టులు మంజూరు చేయని ప్రభుత్వం
రూల్స్ ప్రకారం 20 మంది ఆశలు,
పదిమంది స్టాఫ్ నర్సులు కావాలి.
సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య డిమాండ్.

తెలుగు జ్యోతి న్యూస్ 2 జూలై సంగారెడ్డి స్టాఫ్ ప్రతినిధి.

ఐ డి ఏ బొల్లారంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ మరియు బస్తి దావకానను సిఐటియు ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా కే రాజయ్య సి ఐ టి యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్, ప్రైమరీ సెంటర్ సమస్యలకు నిలయంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం వైద్యం పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, నిధులు కేటాయించడం లేదని, పేదల ప్రాణాలను గాలికి వదిలేసారని ఆయన ఘాటుగా విమర్శించారు. 110 రకాల మందులు అందుబాటులో ఉండాల్సి ఉండగా కేవలం 40 రకాల మందులు మాత్రమే హాస్పిటల్ లో ఉన్నాయని ఆయన అన్నారు. మిగతా మందులను ప్రభుత్వం ఎందుకు సరఫరా చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. బొల్లారంలో 24 గంటల ప్రైమరీ హెల్త్ సెంటర్ లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. పి హెచ్ సి లో కనీసం కట్టు కట్టే వాళ్ళు లేరని, ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల పోస్టులను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పి హెచ్ సి ని ఇచ్చారు కానీ పోస్టులను మాత్రం ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇదేమీ ప్రభుత్వమని ఆయన ప్రశ్నించారు. అలాగే కనీసం పి హెచ్ సి లో తాగడానికి మంచినీళ్లు, వాష్ రూమ్ లు లేవని ఆయన అన్నారు. మంచినీరు కనెక్షన్ కూడా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీళ్లు బయట నుంచి తెచ్చుకుంటారని ఆయన అన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ దగ్గర రేకుల



షెడ్డు తక్షణమే నిర్మించాలని కోరారు. బొల్లారంలో జనాభాకు తగ్గట్టుగా మరో నాలుగు బస్తీ దావకానలు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బొల్లారంలో తక్షణమే 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేశారు. వైద్య సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు సి, ఈ బాబు, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి అండర్‌పాస్, మోడల్ రోడ్ పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూలై 2:

జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ గురువారం లింగంపల్లి అండర్‌పాస్, ప్రతిపాదిత మోడల్ రోడ్, బొటానికల్ గార్డెన్ పరిసరాల్లో ఆకస్మిక క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా లింగంపల్లి అండర్‌పాస్ వద్ద వర్షాకాలంలో తరచుగా ఏర్పడుతున్న నీటి నిల్వ సమస్యను పరిశీలించిన ఆయన, శాశ్వత పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. వర్షపు నీరు నిల్వ కాకుండా సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ప్రతిపాదిత మోడల్ రోడ్ అభివృద్ధి పనులను పరిశీలించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రహదారిని అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే బొటానికల్ గార్డెన్ వద్ద పాదచారులకు సౌకర్యవంతంగా,



సురక్షితంగా ఉండేలా ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజా సౌకర్యాలు, రహదారి భద్రత, పట్టణ సౌందర్యం పెంపొందేలా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని పనులను నాణ్యతా



ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఆదేశించారు.

# నిజాంపేట సర్కిల్ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియామకం



ప్రగతి నగర్ 276వ డివిజన్ అధ్యక్షులుగా బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి



బండారి లేఔట్ 275వ డివిజన్ అధ్యక్షులు



కులం జీవన్ రెడ్డి 274 డివిజన్ అధ్యక్షుడు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 2

సీఎం సి పరిధిలోని నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,డి సి సి మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆశీస్సుల తోకాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గా నిజాంపేట్ 273 వ డివిజన్-కె. మురళి , బాచుపల్లి 274 డివిజన్ అధ్యక్షులుగా కొలన్ జీవన్ రెడ్డి , బండారి లేఅవుట్ 275అధ్యక్షులుగా వరగాని వాసు , ప్రగతి నగర్ 276 వ అధ్యక్షులుగా బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి) నీ నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది . ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ మాకు అధ్యక్షులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ కు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు మా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను మాకు అప్పజెప్పినందుకు మేము బాధ్యతాయుతంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకొని వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా నియమితులైన వారికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

# వివాహ వేడుకలో నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,

పాల్గొన్న కొత్తూరు తాజా మాజీ కౌన్సిలర్
మాదారం నరసింహ గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూలై 2

షాద్నగర్ పరిధిలోని కేకేఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జగత్ రెడ్డి కుమారుడు శ్యాంసుందర్ రెడ్డి -- అఖిల వివాహ వేడుకకు టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ కూడా పాల్గొని వధూవరులను అభినందించారు. అలాగే టీఆర్ఎస్ పార్టీ నాయకుడు మొర జనార్ధన్ రెడ్డి, ఉట్పల్లి నరసింహ గౌడ్, వీరమోని వెంకటేష్ ముదిరాజ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు. వివాహ వేడుక ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడగా, హాజరైన అతిథులు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మియాపూర్ సర్కిల్‌లో ఎస్ఐఆర్-2026 ఎన్యుమరేషన్





ఫారాల పంపిణీపై ఐఏఎస్ అధికారి నారాయణ్ అమిత్ సమీక్ష

తెలుగుజ్యోతి, మియాపూర్, జూలై 2:

శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్‌వో) నారాయణ్ అమిత్ ఐఏఎస్ గురువారం మియాపూర్ సర్కిల్‌లో పర్యటించి, ఎస్ఐఆర్-2026 ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీతో పాటు ఆన్‌లైన్ వివరాల నవీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడిన ఆయన, ఇంటింటికీ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫారాల పంపిణీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఖచ్చితత్వాన్ని పాటిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలంటే అన్ని విభాగాల మధ్య సమన్వయం, అంకితభావంతో పని చేయడం అవసరమని పేర్కొన్నారు. ఆన్‌లైన్ అప్‌డేషన్ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పర్యటనలో భాగంగా ముక్తా మహబూబ్‌పేట్, మయూరినగర్, హాఫీజ్‌పేట్ ప్రాంతాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తూ, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులు, సిబ్బందికి నారాయణ్ అమిత్ ఐఏఎస్ సూచించారు.

## కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి

ప్రగతి నగర్ లో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకున్న కాంగ్రెస్ శ్రేణులు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 2



సీఎం సి పరిధిలోని నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276 వ డివిజన్ అధ్యక్షులుగా బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాటిరెడ్డి)ని నియమించడంతో ప్రగతి నగర్ మూడు కోతుల బొమ్మ చౌరస్తా దగ్గర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డిని నియమించినందుకు పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డి సి సి మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి కి బొమ్ము వెంకటేశ్వర రెడ్డి(తాతిరెడ్డి) ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. రాబోవు కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు నాకు ప్రతి విషయంలో అండగా నిలిచిన ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గూడూరు మురళి కృష్ణ, మార్రెడ్డి ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ మద్ది నారాయణరెడ్డి, దాసరి మహేష్ కుమార్, సురేంద్ర కుమార్ యాదవ్, గంగిరెడ్డి ఆదిరెడ్డి, సయ్యద్ రాఫత్, భాస్కర్ రెడ్డి, బికాంషా, బలవంత రెడ్డి, లక్ష్మణ్, వీరయ్య, సాంబశివరావు, తులసి దాస్, రవీందర్, వివి రావు, శివ, మహేష్ రెడ్డి, శివ, ప్రసాద్, శివ ప్రసాద్ యుగంధర్ రెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో

డీసీసీ కార్యదర్శిగా పెండ్లిమడుగు వంశీ గౌడ్ నియామకం.

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూలై 2





తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో షాద్‌నగర్ నియోజకవర్గంలోని సంగెం గ్రామానికి చెందిన పెండ్లిమడుగు వంశీ గౌడ్‌ను జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా నియమించారు. ఈ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంగెం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం కోసం వంశీ గౌడ్ మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

డీసీసీ కార్యదర్శిగా అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు పార్టీ అధిష్ఠానానికి పెండ్లిమడుగు వంశీ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# పరిశ్రమల మనుగడకు పటిష్ట నీటి నిర్వహణ కీలకంబిటీ జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.

తెలుగు జ్యోతి న్యూస్ 2 జూలై సంగారెడ్డి ప్రతినిధి.

ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ( నీటి భద్రత పారిశ్రామిక స్థిరత్వం) ఉన్నత స్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి. పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల కాపాడుకోవడమే తెలంగాణ ప్రభుత్వం ముఖ్య లక్షమని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ,,ది పార్క్,, హోటల్లో గురువారం జరిగిన నీటి భద్రత పారిశ్రామిక స్థిరత్వం, ఉన్నత స్థాయి సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, నీటి భద్రత లేకపోతే శాశ్వత పారిశ్రామిక అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే ప్రతి పారిశ్రామిక పార్కులోనూ జీరో లిక్విడ్ రీఛార్జ్ విధానాన్ని, అదునాతన మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు తప్పనిసరిగా చేస్తామని వెల్లడించారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతగా ( సి ఎస్ ఆర్) నిధులను స్థానిక చెరువుల పునరుద్ధరణకు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వసతుల మెరుగుదలకు కేటాయించలని ఆమె పిలుపునిచ్చారు.

భూగర్భ జలాలు పడిపోతున్న ప్రస్తుత తరుణంలో పరిశ్రమలు, (ఈ ఓటి) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏఐ) వంటి స్మార్ట్ సాంకేతికతను ఉపయోగించుకొని నీటి వృధాను, లీకేజీలను అరికట్టాలని సదస్సులో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 100 మందికి పైగా పారశ్రామిక ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు పాల్గొని పారిశ్రామిక నీటి నిర్వహణపై విస్తృతం గా చర్చించారు.









## తుది దశకు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ దాదాపు 99 శాతం పూర్తయిందని, కేవలం ఒకే ఒక్క కీలక అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికా మార్కెట్‌లో ప్రాంతీయ పోటీదారుల కంటే భారత్‌కు విశేష ప్రాధాన్యత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన 'ఇండో-జపాన్ స్ట్రాటజిక్ డైలాగ్' కార్యక్రమంలో పీయూష్ గోయల్ ప్రసంగించారు. ఈ ఒప్పందం ఇరు దేశాలకూ అత్యంత న్యాయబద్ధంగా, సమతుల్యంగా ఉంటుందని ఆయన అభివర్ణించారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, భారత్‌కు సుంకాల పరంగా లబ్ధి చేకూర్చేందుకు అవసరమైన చట్టబద్ధమైన యంత్రాంగాన్ని రూపొందించడమే ప్రస్తుతం మిగిలి ఉన్న ఆ ఒక శాతం అడ్డంకి అని ఆయన వివరించారు. తయారీ రంగంలో ప్రధాన పోటీదారులైన చైనా, ఆగ్నేయాసియా దేశాల కంటే భారత్‌కు మెరుగైన ప్రాధాన్యత లభించాలని కోరుతున్నామని, దీనిపై అమెరికా సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం చురుగ్గా కృషి చేస్తోందని తెలిపారు. 2025 ప్రారంభంలో ఈ సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదలయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన ముసాయిదాను ఇరు దేశాలు ప్రకటించాయి. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ సైతం ఈ ఒప్పందం తుది దశకు చేరుకుందని, కేవలం ఒక శాతం మాత్రమే పెండింగ్‌లో ఉందని ఇటీవల వ్యాఖ్యానించారు. జూలై 24న అమెరికా తాత్కాలిక టారిఫ్ చర్యల గడువు ముగియనున్న నేపథ్యంలో, ఆలోపే తొలి విడత ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## బెంగళూరు ఇస్రో కేంద్రానికి బాంబు బెదిరింపు కలకలం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రధాన కార్యాలయంలో గురువారం బాంబు బెదిరింపు కలకలం రేపింది. బెంగళూరులోని ఇస్రో కేంద్రానికి ఈమెయిల్ ద్వారా వచ్చిన ఈ బెదిరింపు నకిలీదని పోలీసులు నిర్ధారించారు. దీంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఇస్రో కేంద్రంలోని చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కార్యాలయానికి ఈ బెదిరింపు మెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన ఇస్రో సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా ప్రాంగణాన్ని ఖాళీ చేయించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు కానీ, అనుమానాస్పద వస్తువులు కానీ లభ్యం కాలేదని అధికారులు స్పష్టం చేశారు. బాంబు బెదిరింపుపై పోలీసులు కేసు నమోదు చేసి, ఈ-మెయిల్ పంపిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఇస్రో కార్యాలయంలో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దేశంలోని పలు కీలక సంస్థలకు ఇలాంటి నకిలీ బెదిరింపులు వస్తున్న నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. జూన్ 29న ఎన్ఐఏ, డీఆర్‌డీఓ వంటి సంస్థలకు బెదిరింపు ఈ-మెయిళ్లు పంపిన కేసులో ఢిల్లీ పోలీసులు ఘజియాబాద్‌కు చెందిన 36 ఏళ్ల వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

వాహనదారులకు ఊరటనిచ్చేలా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక సంకేతాలిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ప్రస్తుత స్థాయిలోనే స్థిరంగా కొనసాగితే, రాబోయే రెండు, మూడు నెలల్లో దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని ఆయన గురువారం వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలు గరిష్ఠంగా ఉన్న సమయంలో కొనుగోలు చేసిన నిల్వలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం వినియోగిస్తున్నాయని మంత్రి వివరించారు. దీనివల్ల జూన్ 30 నాటికి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై సుమారు రూ. 74,781 కోట్ల మేర నష్టాలను చవిచూశాయని పేర్కొన్నారు. ధరల తగ్గింపుపై ఇప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుందని, అదంతా ముడిచమురు ధరల స్థిరత్వంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇదిలావుండగా, ప్రైవేట్ రంగ ఇంధన రిటైలర్ 'నయారా ఎనర్జీ' జూలై 1 నుంచి తన అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 చొప్పున తగ్గించింది. గత రెండేళ్ల కాలంలో చమురు ధరలు తగ్గడం ఇదే తొలిసారి. అలాగే, వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలను సైతం రూ. 183.50 మేర తగ్గించగా, గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదు. గత నాలుగేళ్లలో భారత్‌లో పెట్రోల్ ధరలు కేవలం 5.58 శాతం, డీజిల్ ధరలు 6.23 శాతం మేర మాత్రమే పెరిగాయని, అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాల్లో 20 శాతం,

## మాదిగ మహాశక్తి (ఎం ఎం ఎస్) బేగంపేట హైదరాబాద్ లో సమావేశం.

**మాదిగల ఓట్లు మాదిగలకే... మోత్కుపల్లి నర్సింలు.**

తెలుగు జ్యోతి న్యూస్ 2 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.




ప్రతి శనివారం నాడు జరిగే మాదిగ మహాశక్తి ఆర్గనైజేషన్ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు సమక్షంలో బేగంపేటలోని తన సొంత ఇంటిలో తేదీ 04బి07 బి20 26, సాయంత్రం 4 గంటలకు సమావేశం జరగనుంది.

ఈ సమావేశంలో అజెండా అంశాలు... 1 అసైన్డ్ భూముల అన్యాక్రాంతం కాకుండా చూడడం,2 దళిత బంధు నిధులు మంజూరు 3 లీడ్ క్యాబ్ భూముల రక్షణ, 4 లావుని పట్టా భూముల సంరక్షణ, 5 ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పక్కా అసైన్డ్ భూములలో అక్రమంగా అన్యులు కట్టిన నిర్మాణాలను హైడ్రా లేకపోతే మాదిగ మహాశక్తి బండి రాదురాల బాధితులకు నష్టపరిహారం. రాజకీయ, ఆర్థిక, సామాజిక హక్కుల సాధనే మాదిగ మహా శక్తి లక్ష్యం. హాలో మాదిగ చెయ్యెత్తి జై కొట్టు.. మన ఓటు మనకేనని. ఓటు విలువ తెలుసుకో నీ బ్రతుకు విలువ మార్చుకో. మాదిగ అభివృద్ధి లక్ష్యంగా మానవతావాదమే ధ్యేయంగా కొనసాగే ఈ ఆర్గనైజేషన్ కు మిమ్మల్ని ఆత్మీయంగా ఆహ్వానిస్తున్నామన్నారు. రండి మాదిగ మహాశక్తి మహాసంగ్రామం ఏర్పాటు కోసం మీ సలహాలు సూచనలు తెలపండి అన్నారు. వేదిక మోత్కుపల్లి నర్సింహులు బిల్డింగ్, లీలా నగర్, బేగంపేట మెట్రో రైల్వే స్టేషన్ ట్రాక్ పక్కన సికింద్రాబాద్. శనివారం తేదీ 04బి07బి 2026 నాడు మధ్యాహ్నం 4.00గ్రావీ గంటలకు సమావేశం కలదు అని మాదిగ మహా శక్తి నిర్మాణ కోర్ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## బాలానగర్‌లో జీఎస్టీ నకిలీ బిల్లుల కలకలం..!

**చిన్న వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని కోట్ల రూపాయల మోసం జరిగిందని బాధితుల ఆరోపణలు**

తెలుగు జ్యోతి జూలై 02 హైద్రాబాద్ :




హైదరాబాద్‌లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో జీఎస్టీ నకిలీ బిల్లుల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. కొందరు కేటుగాళ్లు చిన్న, మధ్య తరహా వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని వారి జీఎస్టీ నమోదులను దుర్వినియోగం చేస్తూ నకిలీ బిల్లులు సృష్టించి కోట్ల రూపాయల మేర మోసాలకు పాల్పడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం, తమకు ఎలాంటి సంబంధం లేకుండా తమ జీఎస్టీ ఖాతాల్లో భారీ మొత్తాలకు సంబంధించిన నకిలీ లావాదేవీలు నమోదు కావడంతో, అనంతరం జీఎస్టీ శాఖ నుంచి నోటీసులు అందుతున్నాయి. ఈ నోటీసులు రావడంతో అసలు విషయం తెలుసుకున్న వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే కొందరు వ్యక్తులు బయటపడినప్పటికీ, ఇంకా పలువురు ఇదే తరహా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమపై ఫిర్యాదు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరింపులకు కూడా పాల్పడుతున్నారని వారు వాపోయారు. జీఎస్టీ బకాయిలు, జరిమానాలు చెల్లించే పరిస్థితి లేక అనేక మంది చిన్న వ్యాపారులు తమ జీవనాధారమైన వర్క్‌షాపులు, పరిశ్రమలు, కంపెనీలను విక్రయించి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారని బాధితులు పేర్కొన్నారు. ఎన్నో కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి, నకిలీ జీఎస్టీ బిల్లుల

## కొత్తూరులో అతి త్వరలో ప్రారంభం కానున్న శ్రీ లక్ష్మీనరసింహ ఫిజియోథెరపీ క్లినిక్





డాక్టర్ మాదారం మాధురి

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూలై 2

కొత్తూరు--పెంజర్ల బైపాస్ రోడ్డులో రీగల్ టైలర్ షాప్ పక్కన శ్రీ లక్ష్మీనరసింహ ఫిజియోథెరపీ క్లినిక్ అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఫిజియోథెరపిస్టు డాక్టర్ మాదారం మాధురి గౌడ్ (ధ్రూ) ఆధ్వర్యంలో ప్రారంభమవుతున్న ఈ క్లినిక్‌లో వివిధ రకాల కండరాలు, కీళ్ల సంబంధిత సమస్యలకు ఆధునిక ఫిజియోథెరపీ సేవలు అందించనున్నారు.మెడ, నడుము, మోకాళ్ల నొప్పులు, సయాటికా, కీళ్ల నొప్పులు, స్పోర్ట్స్ ఇంజరీలు, పక్షవాతం అనంతర పునరావాస చికిత్సతో పాటు శస్త్రచికిత్స అనంతర ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోగి ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక చికిత్సా విధానాలను అమలు చేస్తామని పేర్కొన్నారు.ప్రతిరోజూ ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 7.00 గంటల వరకు క్లినిక్ సేవలు అందుబాటులో ఉంటాయని, ముందస్తు అపాయింట్‌మెంట్ కోసం 63021 33764, 99088 88100 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## సంగారెడ్డి పి ఎస్ ఆర్ గార్డెన్ లో (ఎస్ ఐ ఆర్) మరియు (బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ) నమోదు కార్యక్రమం పై అవగాహన సమావేశం.



తెలుగు జ్యోతి న్యూస్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణ( పి ఎస్ ఆర్ గార్డెన్ లో )తేదీ జులై 3 ఉదయం 10:30 గంటలకు సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా లోని పీఎస్ఆర్ గార్డెన్ లో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పార్టీ సభ్యత్వం పై, మరియు ఎస్ ఐ ఆర్, పైన అవగాహన సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రివర్యులు, శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మరియు చింతా ప్రభాకర్ సంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు, సంగారెడ్డి శాసనసభ్యులు హాజరవుతున్నారు. కావున బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బూత్ కన్వీనర్ లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొనాలని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ తెలియజేశారు.

## కాంగ్రెస్ అధ్యక్ష పదవి నియామకంలో బీసీలకు అన్యాయం

**కాంగ్రెస్ పార్టీ పెద్దలకు బీసీలు కనబడడం లేదా**

**బీసీలు కేవలం జెండాలు మోయడానికి, ఓట్లు వేయడానికే పనికొస్తారా నరసింహ యాదవ్**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 2



సిఎంసి పరిధిలోని నిజాంపేట సర్కిల్ నాలుగు డివిజన్లకు కాంగ్రెస్ పెద్దలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించగా అందులో 4గురిని ఓసీలనే నియమించడం పట్ల బీసీలను అవమానించినట్లని నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడు నేను బీసీ వర్గానికి చెందిన వాడినని నిజాంపేట్ బాచుపల్లి ప్రగతి నగర్ లో మొత్తం ఓటింగ్ 1,10,000 ఉండగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గానికి చెందిన వారు 65-70% మంది ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న పార్టీ పెద్ద వారికి. 70% మంది లో డివిజన్ అధ్యక్ష పదవికి ఏ ఒక్క బీసీ బిడ్డ అర్హులైన వారు మీకు కనపడలేదా అని కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకులను ప్రశ్నించారు? ఎవరు వచ్చినా బీసీలకు ఒరిగేది ఏమీ లేదని బీసీలను కేవలం వాడుకోవడానికి చూస్తారు తప్ప వారికి పార్టీలో ఎటువంటి సముచిత స్థానం ఇవ్వరన్నారు. నిజాంపేట సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిలలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎప్పటికీ బీసీలు జెండాలు మొయ్యడం తప్ప మా బిసి వర్గానికి న్యాయం జరగదా అని ప్రశ్నించారు? కాంగ్రెస్ పెద్దలు ఇప్పటికైనా మా బీసీలను గుర్తించి బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు.

# బిస్లరీ యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్.
చలో జాయింట్ లేబర్ కమిషనర్ సందర్భంగా బిస్లరీ కార్మికుల భారీ ధర్నా.

తెలుగు జ్యోతి న్యూస్ 2 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





జాయింట్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

సంగారెడ్డి జిల్లా పాషా మైలారం పారిశ్రామిక ప్రాంతంలో గల బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికులు యూనియన్ ఏర్పాటు చేస్తున్నారని కక్షతో యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు (జెసి ఎల్) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జే సి ఎల్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాల్గొని ప్రసంగించారు. చుక్క రాములు మాట్లాడుతూ చాలా ముఖ్యమైన సమస్య మీద కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 19 26 ట్రేడ్ యూనియన్ చట్ట ఉన్నప్పుడే, ఇంకా అది రద్దయి లేబర్ కోడ్ వచ్చినప్పటికీ, ఆ చట్టం ప్రకారమే కార్మికులు చట్టబద్ధంగా యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వమే అవకాశం ఇచ్చి లేబర్ డిపార్ట్మెంట్ చట్టబద్ధంగా యూనియన్ పెట్టుకోవచ్చని చెప్పి సర్టిఫికెట్ కూడా ఇచ్చింది అన్నారు. యాజమాన్యానికి తాము చట్ట ప్రకారం యూనియన్ ఏర్పాటు చేసుకున్నామని, కంపెనీలో ఏమైనా సమస్యలు ఉంటే చట్టబద్ధంగా చర్చించుకుందాం అని ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియజేశామని అన్నారు. అయితే యాజమాన్యం యూనియన్ను గుర్తించకుండా, సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా, యూనియన్ లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐదుగురు కార్మికులను పనిలేదని పేరుతో ఇతర ప్లాంట్లకు బదిలీ చేస్తామని చెప్పి అకారణంగా చర్యలు తీసుకుంటుందని ఆరోపించారు. గతంలో ఇలాంటి బదిలీల అనావాయితీ ఏదీ లేదని, దేశవ్యాప్తంగా 120 కంపెనీలు ఉన్నా ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి కార్మికులను బదిలీ చేసే పద్ధతి లేదని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పాషా మైలారంలో నివసిస్తూ అక్కడే పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి కారణం లేకుండా బదిలీ చేయడం వెనుక సమాధానం లేదన్నారు. ఈ బదిలీలను నిలిపివేయాలని సంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కు వినతి పత్రాలు అందజేశామని అక్కడ ఆందోళనలో నిర్వహించామని కలెక్టర్ తో పాటు అధికారులకు పలుమార్లు సమస్య వివరించినప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ మాట్లాడుతూ బిస్లరీ కార్మికులు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని, కార్మికులకు అండగా సిఐటియు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బిస్లరీ యూనియన్ అధ్యక్షులు అతిమెల మాణిక్, జిల్లా కమిటీ సభ్యులు రాజు, సుధాకర్, నాయకులు తలారి శ్రీనివాస్, మల్లేష్, విట్టల్, బిస్లరీ యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి, నాయకులు నాగరాజు, నవీన్, అజయ్, ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత పార్టీకి బీఆర్ఎస్ బ్రేకులు!



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికరమైన రాజకీయ సమరం మొదలైంది. ఒకప్పుడు రాష్ట్ర గమనాన్ని మార్చిన టీఆర్ఎస్ అనే మూడక్షరాల పేరు ఇప్పుడు మళ్లీ తెరపైకి రావడమే కాకుండా, తీవ్ర ఉత్కంఠకు కేంద్ర బిందువుగా మారింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం వద్ద అభ్యంతరాల సుడిగుండంలో చిక్కుకుంది. భారత రాష్ట్ర సమితి నుంచి గతేడాది సెప్టెంబరు 2న కవిత సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత కవిత తన రాజకీయ భవిష్యత్తు కోసం సొంతంగా అడుగులు వేశారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 25న ఆమె అధికారికంగా సరికొత్త ప్రాంతీయ పార్టీని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ పార్టీ ఆవిర్భవించిందని ఆమె స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఈసీఐ నిబంధనల ప్రకారం.. తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జగృతి, తెలంగాణ ప్రజా శక్తి అనే ఐదు పేర్లను ప్రతిపాదించగా, అందులో 'తెలంగాణ రక్షణ సేన' పేరును పరిశీలనకు తీసుకుంటూ ఏప్రిల్ 30న ఈసీ ప్రాథమిక ఆమోదం తెలిపింది. ఈ పార్టీకి సంక్షిప్త నామంగా 'ఏఖీూ' అని నిర్ణయించడంతో ఒక్కసారిగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. తెలంగాణ రక్షణ సేన పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి భారీ ఎత్తున అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ పేరును కవిత పార్టీకి కేటాయించవద్దంటూ దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. ఈ అభ్యంతరాలలో అత్యధిక భాగం బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య శ్రేణులు, వారి అనుచరుల నుంచే వెళ్లినట్లు తెలుస్తోంది. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని 'తెలంగాణ రాష్ట్ర సమితి' పేరును 'భారత రాష్ట్ర సమితి' గా మార్చినప్పటికీ, ప్రజల్లో ఇప్పటికీ టీఆర్ఎస్ సెంటిమెంట్ బలంగా ఉంది. ఇప్పుడు అదే సంక్షిప్త నామంతో కవిత సరికొత్త పార్టీ పెడితే, భవిష్యత్తులో తమ రాజకీయ మనుగడకు, ఓటు బ్యాంకుకు భారీ గండిపడుతుందనే ఆందోళన భారాస నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఈ పేరును ఎలాగైనా అడ్డుకోవాలని వారు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, ఈ అభ్యంతరాలపై కవిత నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రతినిధులు దీటుగానే స్పందిస్తున్నారు. ఇప్పటికే ఈసీ లేవనెత్తిన పలు ప్రాథమిక అభ్యంతరాలకు తాము లిఖితపూర్వక వివరణ ఇచ్చామని వారు పేర్కొంటున్నారు. మిగిలిన అభ్యంతరాల వివరాలను కూడా తమకు అధికారికంగా పంపితే, వాటికి కూడా చట్టబద్ధమైన సమాధానాలు ఇస్తామని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంతో ఈ విషయమై నిరంతరం ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతున్నాయని తెలుస్తోంది. సాంకేతికంగా, చట్టపరంగా తాము సరైన నిబంధనలే పాటించామని కవిత వర్గం చెబుతోంది. త్వరలోనే ఈసీ నుంచి తమకు సానుకూల స్పందన వస్తుందని, 'తెలంగాణ రక్షణ సేన' పేరు అధికారికంగా ఖరారవుతుందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అభ్యంతరాల తీవ్రత, వాటికి పార్టీ ప్రతినిధులు ఇచ్చే వివరణలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కేంద్ర ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోనుంది. కవితకు పాత సెంటిమెంట్ కలిసివచ్చి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా.. లేక బీఆర్ఎస్ వేసిన బ్రేకులతో ఈసీ కొత్త లింకులు పెడుతుందా అన్నది తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

# పంచాయితీ నేతలకు నిబిన్ సర్జరీ



**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీలో అంతర్గత పరిణామాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న అధిష్ఠానం.. తప్పులు చేస్తున్న, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేతలపై కఠినంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే తెలంగాణలో పర్యటించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ ఆఫీస్ బేరర్ల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతాన్ని విస్మరించి, కేవలం ఆఫీసుల్లో ప్రెస్ మీట్లకే పరిమితమవుతున్న నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. రాష్ట్రంలో ఎవరెవరు ఏం చేస్తున్నారు? ఎవరి వైఖరి ఎలా ఉంది? అనే విషయాలపై హైకమాండ్ వద్ద పూర్తి చిట్టా ఉందని నితిన్ నబీన్ నేరుగానే హెచ్చరించినట్లు సమాచారం. పదవులు వచ్చే వరకు ఒకలా.. వచ్చిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్న కొందరు నేతల జాబితా ఇప్పటికే సిద్ధమైందని ఆయన సంకేతాలు ఇచ్చారు. బాధ్యతలు దక్కిన తర్వాత క్షేత్రస్థాయి పర్యటనలు చేయకుండా, ప్రజా సమస్యలను గుర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రజలు బీజేపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అధికారంలోకి వచ్చేందుకు అనుకూల అవకాశాలు ఉన్నాయని.. అలాంటి సువర్ణావకాశాన్ని కొందరు నేతల వైఖరి వల్ల పాడుచేసుకోలేమని ఆయన గట్టిగా హెచ్చరించినట్లు తెలుస్తోంది. గడిచిన ఆరు నెలల కాలంలో ఏ నాయకుడు ఎంతవరకు ప్రజల్లో ఉన్నారు? పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను ఏ మేరకు విజయవంతం చేశారు? అనే అంశాలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు స్వయంగా ఒక ప్రత్యేక నివేదికను కోరినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఆరు నెలల నివేదిక ఆధారంగానే భవిష్యత్తులో నేతల పదవుల కొనసాగింపుపై కీలక నిర్ణయాలు ఉంటాయని ఆయన తేల్చిచెప్పారు. ఎవరెవరు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు, ఎవరెవరు అంటీముట్టనట్లు ఉంటున్నారనే అంశంపై ఇప్పటికే అధిష్టానం ఒక స్పష్టతకు వచ్చింది. పనితీరు మార్చుకోని పక్షంలో, స్వచ్ఛందంగా పదవుల నుంచి తప్పుకోవాలని, లేదంటే అధిష్టానమే కఠిన చర్యలు తీసుకుని రాష్ట్ర కమిటీలో భారీ మార్పులు చేర్పులు చేస్తుందని హెచ్చరించారు. పార్టీలో సొంత అజెండాలు నడుపుతూ, గ్రూపు రాజకీయాలకు తెరలేపుతున్న నేతలపై నితిన్ నబీన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడినట్లు సమాచారం. గ్రూపు రాజకీయాలను ఏమాత్రం సహించే ప్రసక్తే లేదని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత విభేదాలు పక్కనబెట్టి ఉమ్మడిగా పనిచేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని గట్టి సంకేతాలు పంపారు. నియోజకవర్గాల్లో పట్టు పెంచుకోకుంటే కఠిన చర్యలు తప్పవని, బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తే పదవులను వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించడం ఇప్పుడు టీబీజేపీలో తీవ్ర కలకలం రేపుతోంది. ఒకవైపు తెలంగాణలో నితిన్ నబీన్ పర్యటన సాధారణ శ్రేణుల్లో తీవ్ర జోష్ నింపినప్పటికీ, మరోవైపు ఆయన చేసిన హెచ్చరికలు పార్టీలోని కొందరు ముఖ్య నేతలకు, ఆఫీస్ బేరర్లకు ఇబ్బందికరంగా మారాయి. అధికారం చేజిక్కించుకునేందుకు అన్ని అవకాశాలు ఉన్నా, కొందరి తీరువల్ల పార్టీకి నష్టం జరుగుతోందని, అలాంటివాళ్లను దూరం పెట్టక తప్పదని హైకమాండ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి ఇప్పటికైనా ఈ హెచ్చరికలను గుణపాఠంగా తీసుకుని, నితిన్ నబీన్ దిశానిర్దేశాన్ని టీబీజేపీ నేతలు తూచ తప్పకుండా పాటిస్తారా? అంతర్గత విభేదాలను పక్కనబెట్టి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కలిసికట్టుగా కృషిచేస్తారా? లేదా అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## విద్యార్థులతో పాటు టీచర్లకూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్

-మొదటిపేజీ తరువాయి

ఆమోదం లభించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు పోషకాహార లోపానికి గురికాకుండా ఉండేందుకు చాలా కాలంగా మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉంది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అల్పాహార పథకాన్ని కూడా ప్రవేశపెట్టగా, ఈ విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కళాశాలల విద్యార్థులకూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే ఏర్పాట్లు చేసింది. ఇప్పుడు అదే సదుపాయాన్ని విద్యార్థులకు బోధించే సిబ్బందికీ వర్తింపజేయాలని నిర్ణయించడం విశేషంగా మారింది.

ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి ప్రతిరోజూ ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించనున్నారు. దీంతో విద్యాసంస్థల్లో సిబ్బంది ఎక్కువ సమయం అందుబాటులో ఉండటంతో పాటు విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు స్వాగతిస్తున్నాయి. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఇది దోహదపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## యూరియా యాప్‌తో రైతుల కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులకు ఎరువులు అందిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో మాత్రం యూరియా సరఫరా సక్రమంగా జరగడంలేదు. కామారెడ్డి జిల్లాలో సొసైటీలు, ప్రైవేటు డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. సహకార సంఘాల్లోనూ యూరియా పక్కదారి పట్టడం అధికారుల డొల్లతనాన్ని బయటపెడుతోంది. బుకింగ్ యాప్‌తో సంబంధం లేకుండా బస్తాలు మాయం అవుతుండడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎరువుల యాప్‌లో భూమి వివరాలు నమోదైన రైతులు యూరియా బుక్ చేసుకుంటున్నారు. బుక్ చేసుకున్న యూరియా 48 గంటల్లోపు తీసుకునే అవకాశం ఉంది. బుక్ చేసిన వెంటనే డీలర్లు, సొసైటీల దగ్గరికి వెళ్తే స్టాక్ లేదనే సమాధానం వినిపిస్తోంది. జుక్కల్ ప్రాంతంలోని ఓ ఎరువుల డీలర్ దగ్గర వందలాది యూరియా బస్తాలు ఉన్నా యాప్‌లో మాత్రం లేనట్లు చూపిస్తోంది. మాచారెడ్డి సొసైటీలో 103 యూరియా బస్తాలు మాయం కావడం చర్చనీయాంశమైంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న రైతులు బస్తాల కోసం సొసైటీకి వెళ్లగా స్టాక్ లేదని నిర్వాహకులు చెప్పడం వివాదానికి దారి తీసింది. సొసైటీకి వచ్చిన యూరియా బస్తాలు తెల్లావారేలోగా మాయమవుతున్నాయని రైతులు మండిపడుతున్నారు.

**అడ్డదారిన 103 బస్తాలు ఇచ్చేసిన సోసైటీ ప్రతినిధులు**

ఎరువుల యాప్‌పై అవగాహన లేని రైతులు నరకం చూస్తున్నారు. సొసైటీ అధికారుల తప్పిదాలు, ప్రైవేటు డీలర్ల మాయాజాలంతో వారి ఇబ్బందులు రెట్టింపయ్యాయి. యాప్‌ను ఎత్తివేసి యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం ఫర్టిలైజర్ యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ జరుగుతోందని చెబుతున్నారు. మాచారెడ్డి సొసైటీలో యూరియా యాప్‌తో సంబంధం లేకుండా 103 బస్తాలు వేరేవారికి ఇవ్వడం వాస్తవమేనని వెల్లడించారు. అవగాహన రాహిత్యంతో విధులు నిర్వహించిన సిబ్బందికి సస్పెండ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా సకాలంలో అందరికి అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 103 యూరియా బస్తాలను దగ్గర్లో ఉన్నవారికి అమ్మినట్లు గుర్తించడం జరిగింది. బుకింగ్ చేసుకున్న రైతులకు 70 బస్తాలను పంపిణీ చేశాం. నాన్ బుకింగ్? కింద వెళ్లిపోయిన 103 యూరియా బస్తాల వివరాలు సరిగ్గా నమోదు కాలేవు. ఎవరైతే తీసుకున్నారో వారి నుంచి రికవరీ చేయాలని చెప్పడం జరిగింది. పర్మినెంట్ జాబ్ సేల్స్? ఉమెన్? సస్పెండ్ చేయాలని రికమండ్? చేయడం జరిగింది – మోహన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి

## తెలంగాణ అప్పులపై నేను చెప్పింది తప్పయితే రాజీనామా చేసేందుకు సిద్ధం

-మొదటిపేజీ తరువాయి



ఇంకా బుకాయిస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీ కడుతున్నామన్న ఆయన, దీనిపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అంతకుముందు మంత్రి జూపల్లి కృష్ణారావు గాంధీభవన్?లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పుపై ఆ పార్టీ నేతలు చెబుతున్నవి పచ్చి అబద్ధాలని, వాటిపై చర్చించేందుకు ఈ రోజు తెలంగాణ భవన్‌కు వస్తానని బుధవారం మీడియా సమావేశంలో సవాల్ విసిరారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి అవసరం లేదని తానే స్వయంగా వస్తానని అన్నారు. పదేళ్లు కేసీఆర్ గొప్పగా పరిపాలన చేసి ఉంటే ప్రజలు ప్రభుత్వాన్ని ఎందుకు మార్చారో చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. "నిన్న కేటీఆర్ మాట్లాడిన దానిపై మాట్లాడాను. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిందన్నారు. నేను దానిపై స్పందించి రూ.3.50 లక్షల కోట్లు కాదు రూ.8 లక్షల కోట్లు అని చెప్పాను. దానిని రుజువు చేస్తా లేకపోతే రాజీనామా చేస్తా అని అన్నాను. మీరు కేవలం రూ.3.5 లక్షల కోట్లే అప్పు చేస్తే కేసీఆర్?తో చెప్పించండి. మనకు ఉన్న అప్పులకు నెలకు సుమారుగా రూ.6 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం"

**కేసీఆర్ బయటకు వచ్చి చెప్పాలి**

తన మాట అబద్ధమైతే కేసీఆర్‌తో అప్పుల విషయంపై మాట్లాడాలని కోరుతున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు. పదేళ్లపాటు మీరు చేసిన అప్పుల గురించి కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను మీడియాకు చెప్పాలన్న ఆయన బీఆర్ఎస్ చేసిన అప్పు కళ్లకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరని పేర్కొన్నారు.

**కార్పొరేషన్ పెట్టి రూ.లక్షల కోట్లు తెచ్చారు**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలపై చర్చకు ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నట్లు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మొత్తం రూ.7.3 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కేవలం ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.74 వేల కోట్లు అప్పు చేశారన్న ఆయన వివిధ సంస్థల పేరుతో రూ.లక్షల కోట్లు తీసుకొచ్చారన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. తాము అప్పులు చేయలేదని కేసీఆర్‌ను చెప్పాలన్న ఆయన తాను చెప్పింది అబద్ధమైతే తన పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు.

**ఆ డబ్బులను రైతుల నుంచి వసూలు చేస్తారా?**


కార్పొరేషన్ పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారని దానికి చేసిన అప్పును రైతుల నుంచి వసూలు చేస్తారా? అని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా? అని ధ్వజమెత్తారు. తాను చెప్పిన అంకెలు తప్పయితే రాజీనామా చేసేందుకు సిద్ధమన్నారు.

టుడేస్ న్యూస్
సినిమా కబుర్లు



## ‘జన నాయకుడు’ రిలీజ్‌కు లైన్ క్లియర్...
## విజయ్ చివరి సినిమా సెన్సార్ పూర్తి చేసుకుందా?

కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జోసెఫ్ విజయ్ నటించిన చివరి చిత్రం ‘జన నాయగన్’ (తెలుగులో ‘జన నాయకుడు’) మరోసారి వార్తల్లో నిలిచింది. రాజకీయాల్లో పూర్తిస్థాయిలో అడుగుపెట్టే ముందు విజయ్ నటించిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సెన్సార్‌కు సంబంధించిన సమస్యల కారణంగా సినిమా విడుదల ఆలస్యమవుతుండగా, ఇప్పుడు ఆ అడ్డంకులు తొలగిపోయాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.దర్శకుడు హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రూపొందించారు. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు ముందుగానే ప్రకటించారు. గతంలో ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ, సెన్సార్ ప్రక్రియలో ఎదురైన ఇబ్బందులతో ఆ ప్రణాళిక వాయిదా పడింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, గతేడాది డిసెంబర్‌లో చిత్రాన్ని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ పరిశీలనకు పంపారు. అయితే సినిమాలోని కొన్ని రాజకీయ అంశాలు, సంభాషణలపై సెన్సార్ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది. అనంతరం కొన్ని న్యాయపరమైన అంశాలు కూడా తెరపైకి రావడంతో సినిమా విడుదలపై అనిశ్చితి నెలకొంది.దాదాపు ఏడు నెలల తర్వాత ఇప్పుడు సెన్సార్ సమస్యలు పరిష్కార దశకు చేరుకున్నాయని కోలీవుడ్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ఇటీవల సోషల్ మీడియాలో ‘జన నాయగన్’ చిత్రానికి జదీఖీజ ‘‘ూ’ సర్టిఫికేట్ జారీ చేసిందని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారని పోస్టులు వైరల్ అవుతున్నాయి. మరోవైపు, ఇంకా సెన్సార్ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో క్లియరెన్స్ వచ్చే అవకాశముందని మరికొందరు పేర్కొంటున్నారు. అయితే, ఈ వార్తలపై చిత్ర బృందం లేదా జదీఖీజ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అందువల్ల ‘‘ూ’ సర్టిఫికేట్ మంజూరైందనే విషయాన్ని అధికారికంగా ధృవీకరించలేం. రాజకీయాల్లోకి వెళ్లే ముందు విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో ‘జన నాయగన్’పై అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి భారీ స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.సినిమా విడుదలకు సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకసారి విడుదల తేదీ ప్రకటిస్తే, విజయ్ సినీ ప్రయాణానికి ముగింపు పలికే ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసేందుకు అభిమానులు సిద్ధమవుతున్నారు.




## ‘లెనిన్’ అంటే కమ్యూనిజం కాదు.. టైటిల్ వెనుక ఉన్న అసలు కథ వెల్లడించిన అఖిల్!

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘లెనిన్’ చిత్రం జూలై 10న అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తితో పాటు పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ‘లెనిన్’ అనే పేరు వినగానే ఇది రాజకీయ నేపథ్యమున్న సినిమానో లేదా కమ్యూనిజం సిద్ధాంతాల గురించిన కథో అయి ఉంటుందని సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగింది. అయితే తాజాగా ఈ టైటిల్ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని హీరో అఖిల్ స్వయంగా వెల్లడించి అందరి అనుమానాలకు పూర్తి క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమా టైటిల్‌కు ఎలాంటి పొలిటికల్ కనెక్టివిటీ లేదని, ఇది పూర్తిగా ఒక కల్పిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమని అఖిల్ స్పష్టం చేశారు. దర్శకుడు నందు గారి స్వగ్రామమైన రాయలసీమ ప్రాంతానికి తాను వెళ్ళినప్పుడు అక్కడ ‘లెనిన్ బాబు’ అనే ఒక వ్యక్తిని కలిశానని, ఆ ప్రాంతంలో కమ్యూనిస్ట్ మూలాలు లేదా ఆ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన కుటుంబాలు తమ పిల్లలకు లెనిన్, స్టాలిన్ వంటి పేర్లు పెట్టుకోవడం చాలా సాధారణమని ఆయన వివరించారు. అలా రాయలసీమలో ఇది చాలా కామన్ పేరుగా మారిపోయిందని అఖిల్ పేర్కొన్నారు. దర్శకుడు నందుకు ఈ పేరు పట్ల ఉన్న ప్రత్యేక ఇష్టం, గౌరవంతోనే ఈ టైటిల్‌ను ఎంచుకున్నట్లు అఖిల్ తెలిపారు. కథ ప్రకారం సమాజంలో ఒక బలమైన శక్తిగా ఎదిగి, సహజ సిద్ధమైన నాయకత్వ లక్షణాలతో ప్రజలను నడిపించే ఒక పవర్‌ఫుల్ కుర్రాడి పాత్రకు ఈ పేరు సరిపోతుందని భావించి ‘లెనిన్’ అని ఫిక్స్ చేశారు. ఈ పేరు కేవలం కమ్యూనిజానికి మాత్రమే కాకుండా ఒక అద్భుతమైన లీడర్‌షిప్‌కు ప్రతీకగా నిలుస్తుందని చిత్ర బృందం నమ్ముతోంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఇంటెన్స్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందింది. అఖిల్ తన కెరీర్‌లోనే అత్యంత మాస్ లుక్‌లో, పక్కా సీమ యాసతో అలరించనున్నారు. మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సరికొత్త కథాంశంతో, అఖిల్ సరికొత్త మేకోవర్‌తో రాబోతున్న ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జూలై 10న థియేటర్లలో సందడి చేయడానికి సర్వం సిద్ధమైంది.





## దసరా బరిలో మెగాస్టార్.. ‘విశ్వంభర’ విడుదల తేదీ ఖరారు!

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ‘విశ్వంభర’ విడుదలపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చేసినట్లు తెలుస్తుంది. ఈ భారీ బడ్జెట్ విజువల్ వండర్ సినిమాను రాబోయే దసరా కానుకగా 2026, అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది. ది వెయిట్ ఈజ్ ఓవర్! మెగాస్టార్ చిరంజీవి ఎపిక్ ఫాంటసీ ‘విశ్వంభర’ దసరా పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తోంది అంటూ పలువురు మీడియా, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెట్టడంతో దసరా రాబోతుండటం పక్కా అని తెలుస్తుంది. బ్లాక్‌బస్టర్ హిట్ ‘బింబిసార’ చిత్ర దర్శకుడు వశిష్ట ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. గతంలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయినప్పటికీ, అత్యుత్తమ అవుట్‌పుట్ కోసం భారీ విజువల్ ఎఫెక్ట్స్ మరియు గ్రాఫిక్స్ పనులపై చిత్రయూనిట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ‘అంజి’, ‘జగదేకవీరుడు అతిలోకసుందరి’ చిత్రాల తర్వాత చిరంజీవి నుండి వస్తున్న పూర్తి స్థాయి సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.


## ‘నాగబంధం’ రిలీజ్‌కు ముందు బంపర్ ఆఫర్.. ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు కొత్త ప్లాన్!

పౌరాణిక అంశాలు, ఫాంటసీ అడ్వెంచర్, థ్రిల్లింగ్ కథాంశంతో తెరకెక్కిన ‘నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్’ సినిమా జులై 3న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు అభిషేక్ నామా రూపొందించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటించారు. విడుదలకు ముందే ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడగా, ఇప్పుడు మేకర్స్ మరో ప్రత్యేక నిర్ణయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. సినిమా విడుదల రోజునే ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించేందుకు చిత్ర బృందం ‘బై వన్ గెట్ వన్’ (దీూ+ూ) ఆఫర్‌ను ప్రకటించింది. ఒక టికెట్ కొనుగోలు చేస్తే మరో టికెట్ ఉచితంగా అందించే ఈ స్కీమ్‌ను తొలి రోజు నుంచే అమలు చేస్తున్నారు. ఇటీవల బాలీవుడ్ సినిమాల్లో ఇలాంటి ప్రమోషనల్ ఆఫర్లు ఎక్కువగా కనిపిస్తుండగా, ఇప్పుడు తెలుగు సినిమాల్లో కూడా ఈ తరహా మార్కెటింగ్ వ్యూహాలు చోటుచేసుకోవడం ఆసక్తికరంగా మారింది. అయితే, ఈ ఆఫర్ కేవలం హిందీ వెర్షన్‌కు మాత్రమే వర్తిస్తుందని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు లేదా ఇతర భాషల వెర్షన్లకు ఈ సదుపాయం ఉండదు. ‘నాగబంధం’ను అత్యంత భారీ నిర్మాణ విలువలతో రూపొందించారు. పౌరాణిక కథాంశానికి ఆధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దినట్లు మేకర్స్ చెబుతున్నారు. ముఖ్యంగా సినిమాలో ఉపయోగించిన ఎఖీశ, ఫాంటసీ ప్రపంచం, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనున్నాయని ప్రచార చిత్రాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అడ్వెంచర్ అంశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్‌తో పాటు సీనియర్ నటులు జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ, దక్ష నగర్కర్, రిషభ్ సాహ్నీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథలో ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు అభిషేక్ నామా రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. రిలీజ్‌కు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న ‘నాగబంధం’కు దీూ+ూ ఆఫర్ ఎంతవరకు ఉపయోగపడుతుందనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో ఈ వ్యూహం ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో ఎంత మేర సక్సెస్ అవుతుందో చూడాలి.




## కౌంట్‌డౌన్ మొదలు.. ‘ది ఒడిస్సీ’ నుంచి కొత్త ట్రైలర్ విడుదల!

ప్రపంచవ్యాప్తంగా సినిమా లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ విజువల్ వండర్ ‘ది ఒడిస్సీ’ నుంచి సరికొత్త ‘కౌంట్‌డౌన్ ట్రైలర్’ విడుదలైంది. యూనివర్సల్ పిక్చర్స్ రిలీజ్ చేసిన ఈ ఫైనల్ ట్రైలర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా ఆమాంతం పెంచేసినట్లు తెలుస్తుంది. గ్రీక్ పురాణాల నేపథ్యంలో ఒక అద్భుతమైన యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ట్రోజన్ యుద్ధం తర్వాత ఇథాకా రాజు ‘ఒడిస్సియస్’ తన సొంత రాజ్యానికి, భార్య వద్దకు తిరిగి రావడానికి చేసిన 10 సంవత్సరాల సుదీర్ఘమైన, ప్రమాదకరమైన ప్రయాణమే ఈ సినిమా కథాంశం. ఈ చిత్రంలో ఒడిస్సియస్‌గా హాలీవుడ్ స్టార్ నటుడు మాట్ డామన్ నటిస్తుండగా, అతని భార్య పెనెలోప్ పాత్రలో అన్నే హాత్వే కనిపిస్తోంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో సముద్రపు తుఫానులు, యుద్ధ సన్నివేశాలు, భయంకరమైన సైక్లోప్స్ (భారీ ఆకారంలో ఉండే రాక్షసులు) సైరెన్స్ ఎదుర్కొనే దృశ్యాలను గ్రాండ్‌గా చూపించారు. ఈ చిత్రంలో టామ్ హాలండ్, రాబర్ట్ ప్యాటిన్సన్, జెండయా, లుపితా న్యాంగో, షార్లిజ్ థెరాన్ వంటి స్టార్ నటులు నటిస్తుండగా.. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం జూలై 17న గ్రాండ్‌గా విడుదల కానుంది.




Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223